మార్చి - ఏప్రిల్, 2017

# సింగరేణీయుల సమాచారం

కోలిండియా స్థాయి ఇంటర్ కంపెనీ అథ్లెటిక్ మీట్ బహుమతి ప్రధానోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర శాసనసభ స్పీకర్

**గౌ॥ శ్రీ సిరికొండ మధుసూధనాచారి గారికి**

మొమెంటో బహూకరిస్తున్న సంస్థ చైర్మన్ & ఎం.డి. **శ్రీ ఎన్.శ్రీధర్** ఐ.ఎ.ఎస్.







తెలంగాణా రాష్ట్ర కార్మికశాఖ వారిచే

సింగరేణి సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఐ.ఎ.ఎస్. గారికి

## బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు - 2017


తెలంగాణ ప్రభుత్వము, కార్మిక శాఖ

మే డే పురస్కారం - 2017

సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలు మరియు కార్మిక సంక్షేమమునకు విశేష కృషి చేసినందుకు గాను

శ్రీ / శ్రీమతి యస్ శ్రీధర్ IAS CMD సింగరేణి కాలరీస్ లిమిటెడ్

గారికి "ఉత్తమ యాజమాన్య పురస్కారం" ప్రదానం చేయడమైనది.

తేది: 01 05 2017

# కొత్త లక్ష్యాలు సాధిద్దాం - పోటీ మార్కెట్టులో నిలబడదాం



**ఎన్.శ్రీధర్** ఐ.ఎ.ఎస్.
చైర్మన్ అండ్ యం.డి.

ప్రియమైన సింగరేణీయులకు!

**2016-17**ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలు, సాధించడమేకాక అత్యధిక స్థాయిలో బొగ్గు రవాణా, ఓవర్‌బర్డెన్ తొలగింపులో కొత్త రికార్డులు నెలకొల్పిన మీ అందరికి నా అభినందనలు. ముఖ్యంగా నూరుశాతం లక్ష్యాలు దాటిన ఏరియాలకు, అక్కడి కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ఇతర ఏరియాలు కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరుతున్నాను.

జాతీయ, అంతర్జాతీయ బొగ్గు మార్కెటులో వస్తున్న పలురకాల మార్పులను తట్టుకొంటూ మనం మన బొగ్గు అమ్మకాలను దిగ్విజయంగా కొనసాగిస్తున్నాం. మన బొగ్గును కొనుగోలు చేయడానికి దక్షిణ భారతదేశంలోని విద్యుత్తు కర్మాగారాలే కాక దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల విద్యుత్తు సంస్థలు కూడా ముందుకు వస్తున్నాయి. కనుక మనం తగినంత బొగ్గును ఉత్పత్తి చేయడంతోపాటుగా నాణ్యతపై అత్యంత శ్రద్ధ పెట్టాలి. దేశ వ్యాప్తంగా మార్కెట్టును సాధిస్తున్న మనం, ఈ మంచి పేరు నిలుపుకోవాలంటే మరింత కష్టపడాలి.

ఈ ఏడాది **(2017-18)**లో మనం **660** లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నాం. **5** కొత్త ఓ.సి.గనులు, **2** భూగర్భ గనులను మనం ఈ ఏడాదే ప్రారంభించుకోనున్నాం. **2015-16**లో మనం **15**శాతం వృద్ధి రేటును, తద్వారా మంచి లాభాలను కూడా గడించాం! ఈ ఏడాది కూడా మనం అదే ఒరవడితో ముందుకు దూసుకుపోవాలి.

లక్ష్యాలు సాధించడంతో పాటు ఉత్పాదకత పెంచాలి. ప్రస్తుతం భూగర్భగనుల్లో టన్నుకు **4200** రూపాయల నష్టం వస్తుంది. కనుక ఈ నష్టాలను భారీగా తగ్గించుకోవాలి. ఓ.సి.గనుల్లో యంత్ర సామర్థ్యం మేర యంత్ర వినియోగం జరగాలి. పూర్తి పనిగంటలు గనుక మనమూ, యంత్రాలు పని చేయగలిగితే మన లక్ష్యాలను అవలీలగా సాధించగలుగుతాం. ఈ క్రమంలో రక్షణను ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు! అనవసర మానవ తప్పిదాల నుంచి మనం ఇకనైనా గుణపాఠాలు నేర్చుకొని, ప్రమాద రహిత స్థాయికి మన కంపెనీని తీసుకురావాలి. ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

కొత్తగా ఏర్పడిన తెలంగాణా రాష్ట్రంలో వేలాదిగా కొత్త పరిశ్రమలు వస్తున్నాయి. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలతో పాటు కొత్తగా ఐ.టి., ఫార్మా తదితర రంగాలలో భారీగా విస్తరణ సాగుతోంది. ఈ రంగాల విద్యుత్తు అవసరాలు తీర్చడానికి, రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా చేయడానికి తెలంగాణా ప్రభుత్వం కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాలు నిర్మిస్తోంది. మనం కూడా మన **1200** మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రానికి అదనంగా మరో **800** మెగావాట్ల (స్టేజ్-2) థర్మల్ విద్యుత్ యూనిట్ కూడా నిర్మించబోతున్నాం.

ఈ కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు అందించాల్సిన బాధ్యత తెలంగాణా కొంగు బంగారమైన మన సింగరేణి పైనే ఉంది. కాబట్టి మనం మన ఉత్పత్తి లక్ష్యాన్ని డిమాండుకు తగిన విధంగా పెంచుకోవాల్సి వచ్చింది. దీనిని దృష్టిలో ఉంచుకొని, ప్రతీ ఒక్క సింగరేణీయుడు అంకిత భావంతో, మన కోసం, మన రాష్ట్రం కోసం కృషి చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించడానికి పాటుపడాలనీ కోరుతున్నాను.

రాష్ట్ర బొగ్గు అవసరాలతో పాటు, రాష్ట్ర విద్యుత్తు అవసరాలు తీర్చడంలో కూడా మన కంపెనీ పాలు పంచుకోవడం మనకెంతో సంతోషదాయకం. మన **1200** మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం నుండి ఏప్రియల్ నాటికి **5004** మిలియన్ యూనిట్ల విద్యుత్తు అందించగలిగాం. మరీ ముఖ్యంగా నూరుశాతం పి.ఎల్.ఎఫ్. (ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్)ను మన రెండు యూనిట్లు చేరుకోవడం ప్రశంసనీయం. ఫిబ్రవరిలో యూనిట్-2, ఏప్రియల్‌లో యూనిట్-1 నూరు శాతం పి.ఎల్.ఎఫ్. సాధించి విద్యుత్తు ఉత్పాదనలో కొత్త రికార్డులు నెలకొల్పాయి. ఇదే ఒరవడితో మనం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు మన రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో తన వంతు పాత్ర సమర్థంగా పోషించాలని ఆకాంక్షిస్తున్నాను.

మన సంస్థ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎప్పుడూ ప్రథమ స్థానంలోనే ఉంటుంది. ఇప్పటికే మనం "మీ కోసం - మీ చెంతకు" కార్యక్రమం ద్వారా కాలనీలో సమస్యలను పరిష్కరించడం జరిగింది. అలాగే "మీ కోసం - మీ ఆరోగ్యం కోసం", "సింగరేణి ఆణిముత్యాలు" కార్యక్రమాలు ఈ ఏడాది కూడా కొనసాగించడం జరుగుతుంది. కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు, సమీప ప్రాంత ప్రజలకు మేలుచేసే మరిన్ని కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని తెలియ జేస్తున్నాను.

మనం మన కార్మికుల సంక్షేమమే కాక సమీప గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కూడా పలు సంక్షేమ కార్యక్రమాలు, నిర్మాణాలు చేపడుతున్నాం. గత ఏడాది సి.ఎస్.ఆర్. (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద దాదాపు **40** కోట్ల రూపాయల నిధులు కేటాయించి అనేక పనులు చేపట్టడం జరిగింది. ఈ ఏడాది కూడా ఇటువంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలను మరిన్ని చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ప్రియమైన సింగరేణీయులారా!!

ఇప్పుడు బొగ్గు మార్కెట్టులో మనకు చాలా పోటీ ఉంది. ఈ పోటీని ఎదుర్కోవాలి. అంటే తక్కువ ఉత్పత్తి వ్యయంతో పూర్తి నాణ్యత ప్రమాణాలతో మనం బొగ్గును ఉత్పత్తి చేయగలగాలి. అప్పుడే మనం ఇప్పుడు ఉన్న మార్కెట్టు నిలుపుకోగలం, దానిని ఇంకా పెంచుకోగలం. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రతీ ఒక్కరు అంకిత భావంతో కృషి చేయాలని, మరోమారు మన సింగరేణిని దేశ బొగ్గు ఉత్పత్తి రంగంలో అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షిస్తూ ముగిస్తున్నాను.

సదా మీ సేవలో

ఎన్. శ్రీధర్ ఐ.ఎ.ఎస్.
చైర్మన్ అండ్ ఎం.డి.

# సింగరేణీయుల సమాచారం

## లోపలి పేజీల్లో.....


| | |
|---|---|
| సింగరేణి బొగ్గుకు పెరుగుతున్న డిమాండ్ | 2 |
| 2016-17 వార్షిక లక్ష్యాలను అధిగమించిన సింగరేణి | 3 |
| మన సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ గారికి బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు | 4 |
| విజయవంతంగా 26వ కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ అథ్లెటిక్ మీట్ | 5 |
| అధిక పి.ఎల్.ఎఫ్.తో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కొత్త రికార్డులు | 6 |
| వివిధ ఏరియాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు | 7 |
| మంచిర్యాల ఆసుపత్రికి రూ॥18 లక్షల విలువైన రక్తశుద్ధి యంత్రం అందజేత | 8 |
| సింగరేణికి కొత్త డైరెక్టర్ల నియామకం | 9 |
| రక్షణ చైతన్యాన్ని నింపిన 49వ రక్షణ వారోత్సవాలు | 10,11 |
| అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఏరియాలు | 12 |
| లక్ష్యాల సాధనలో అత్యుత్తమ ఓ.సి. గనులు | 13 |
| ఓ.బి. తొలగింపులో అత్యుత్తమ ఓ.సి. గనులు | 14 |
| భూగర్భ గనుల్లో అధికోత్పత్తి సాధించిన గనులు | 15 |
| అత్యధిక పరిమాణంలో బొగ్గు రవాణా జరిపిన సి.హెచ్.పి.లు | 16 |
| వివిధ టెక్నాలజీలలో అత్యుత్తమ గనులు | 17 |
| ఎల్.హెచ్.డిలలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన గనులు | 18 |
| సామాజిక బాధ్యత కార్యక్రమం - జనగామ చెరువులో పూడిక తీత | 19 |
| కార్మిక కలం - గళం | 20 |

ముఖచిత్రం : కోలిండియా ఇంటర్‌కంపెనీ అథ్లెటిక్‌మీట్‌లో అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర శాసనసభ స్పీకర్ గౌ॥ శ్రీ సిరికొండ మధుసూధనాచారి, సంస్థ ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీఎన్.శ్రీధర్, ఐ.ఎ.ఎస్.

లోపలికవర్ : సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్, ఐ.ఎ.ఎస్. సందేశం

మూడవ కవర్ : అన్ని ఏరియాలలో జరిగిన మహిళా దినోత్సవాల చిత్రమాలిక

చివరి కవర్ : ప్రగతి పథంలో సింగరేణి - వార్తా చిత్రాలు



ఎడిటర్ - ఇన్ - చీఫ్ : **జనగామ నాగయ్య**, జి.యం. (సిడిఎన్), చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

కో-ఆర్డినేటింగ్ ఎడిటర్ : **బి.మహేష్**, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : **గణాశంకర్ పూజారి** సీనియర్ కమ్యూనికేషన్ ఆఫీసర్

ప్రచురణ : కమ్యూనికేషన్, ప్రజా సంబంధాల శాఖ, హైదరాబాద్.

ఫోన్ : 040 - 23142151, ఎడిటర్ సెల్ : 94911 40128


## ఒక్కమాట....

### తోక - పులి

మనకు ఆసక్తి కలిగించే విషయాలు అనేకం. విజ్ఞానం, వినోదం వీటిలో ప్రథమస్థానంలో ఉంటాయి. మొదటిది మేథస్సును పెంచితే రెండవది మానసికోల్లాసాన్ని కల్గిస్తుంది. ఇవన్నీ సాధారణంగా మంచి విషయాలే అయివుంటాయి.

ఇవి కాక మనం ఆసక్తి కనపరిచే వాటిలో 'పుకార్లు' కూడా అగ్రస్థానంలోనే ఉంటాయి. పుకార్లలో ఎక్కువశాతం చెడుకు సంబంధించినవే ఉంటుంటాయి. ఇవి ప్రయోజనం లేనివి, మనుషుల్ని గందరగోళానికి గురిచేసేవే! వీటితో నష్టమే తప్ప లాభం శూన్యం.

వీటిలో ఎక్కువగా ఆ నోటా ఈ నోటా విన్న మాటలే క్రమంగా పుకార్లుగా రూపాంతరం చెందుతూ, జనాన్ని ఆకర్షిస్తుంటాయి.

"ఎవరో స్వామీజీ, నోటిలోంచి బంగారు విగ్రహాలు తీస్తున్నారంట! జనం అంతా వెళ్లిచూసి వస్తున్నారు." అనే ఒక్క మాట చాలు! జనంలో ఆసక్తిని రేపి, వందలమందిని కొబ్బరి కాయలతో సహా స్వామిజీ దగ్గరకి క్యూ కట్టించడానికి!!

కానీ దీనిలో నిజం ఎంత అనేది జనానికి తర్వాత కాని తెలియదు.

ఒక అమ్మాయి అబ్బాయి బజార్లో కలిసి మాట్లాడుతూ కన్పిస్తే చాలు!! దానికి ప్రేమ అనో మరేవో అనో పుకార్లు పుడతాయి!

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో, ఎన్నెన్నో పుకార్లు మన మధ్య రాజ్యమేలుతుంటాయి. ఇవన్నీ బయటి సంగతులు. మరి గని విషయాల్లో కూడా ఇటువంటి పుకార్లు అప్పుడప్పుడూ పుడుతుంటాయా? అని అడిగితే, "అవును" అనే చెప్పాల్సి ఉంటుంది.

ఒక మాట మనిషిని దాటి మరో 10 మందికి చేరే సరికి దాని స్వరూపమే మారిపోతుంది.

ఒక ఉదాహరణ చూడండి

అది చాలా పాత భూగర్భగని. 100 ఎకరాల్లో విస్తరించిన ఆ మైన్ ఆవరణలో పిచ్చి మొక్కలు, పొదలు పెరిగి ఉండటంతో వీటిని పూర్తిగా తొలగించి ఒక క్రమ పద్ధతిలో భారీ ఎత్తున నీడను, పండ్లను ఇచ్చే వృక్ష జాతులను పెంచాలని నిర్ణయించాడు మేనేజరు వెంకటేశం.

ఆదివారం సెలవు కావడంతోఒక దోజరు, రెండు డంపర్లు తెప్పించి ఆవరణ మొత్తం క్లీన్ చేయించే పని మొదలు పెట్టాడు.

ఇంకేముంది?!

సాయంత్రానికల్లా పెద్ద పుకారు పుట్టింది.

"ఇది తెలుసా! మన యూజీమైన్ మూసేస్తున్నారట"

"ఓ.సి. గనిగా మారుస్తున్నారట కదా"

"అందుకే డోజర్లతో సాపు చేయిస్తున్నారట"

ఇలా పెద్ద పుకారు బయల్దేరింది.

సోమవారం నాడు ఎన్నడూలేని విధంగా భారీగా కార్మికులు తరలివచ్చారు. అంతా భయంతో, కొంత కోపంతో అక్కడికి చేరారు.

కానీ అక్కడి దృశ్యంచూసి అంతా ఆశ్చర్యపోయారు.

విశాలమైన ప్రాంగణంలో తీసిన వందలాది గుంతలు, వాటి పక్కన నాటడానికి సిద్ధంగా ఉంచిన మొక్కలు!

అప్పుడు మైకు తీసుకొని చెప్పాడు వెంకటేశం!" "ఇక్కడ ఏదో జరగబోతుందని అనుకున్నారు కదా మీరు? కానీ మీరు విన్న పుకారు ఎంత అబద్ధమో ఇప్పుడు స్వయంగా చూశారు కదా! అందుకే పుకార్లు నమ్మొద్దు, అపోహలు పెంచుకోవద్దు. నిజం-అనేది నిర్ధారణగా తెలియకపోతే పుకారుని నీ దగ్గరే ఆపేయాలి. ఇదిగో తోక అని అంటే అదిగో పులి అనే ధోరణి మానుకోవాలి. ఏమంటారు."

"అవును సార్ అవును" అన్నారు అంతా

"ఇదే కాదు. ఇలా పుట్టించే ఇతర పుకార్లు కూడా నమ్మొద్దు. అవి మన గని, మన కంపెనీ ప్రతిష్ఠను, గౌరవాన్ని దెబ్బతీస్తాయి. అంతేకాదు! కుటుంబానికి సంబంధించి అయితే మన పరువు మర్యాదలను కూడా బజారున పడేస్తాయి. కాబట్టి సింగరేణీయులారా! ఎటువంటి పుకార్లను నమ్మకండి, ప్రచారంలో పాల్గొనకండి" అని అందరికీ వివరించాడు మేనేజరు వెంకటేశం. అవును నిజమే కదా అనుకున్నారు అంతా.

మరీ మీరూ ఆలోచిస్తారు కదూ?!

జై సింగరేణి ! జైజై సింగరేణి !!

జనగామ నాగయ్య
చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్

# సింగరేణి బొగ్గుకు పెరుగుతున్న డిమాండ్



తమిళనాడుకు చెందిన ఎన్.టి.ఇ.సి.ఎల్.తో 10 లక్షల టన్నుల బొగ్గు రవాణాకు ఛైర్మన్&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్, ఐ.ఎ.ఎస్. సమక్షంలో జరిగిన ఎం.ఓ.యు.

| క్ర.సం. | బొగ్గు స్వీకరించిన రంగం | రవాణా చేసిన బొగ్గు |
|---|---|---|
| 1 | విద్యుత్తు రంగం | 510.0 లక్షల టన్నులు |
| 2 | సిమెంటు | 22.4 లక్షల టన్నులు |
| 3 | కాప్టివ్ పవర్ | 21.8 లక్షల టన్నులు |
| 4 | స్పాంజ్ ఐరన్ | 01.2 లక్షల టన్నులు |
| 5 | ఇతర పరిశ్రమలు | 26.0 లక్షల టన్నులు |
| 6 | స్పాట్ ఈ-ఆక్షన్ | 21.6 లక్షల టన్నులు |
| | మొత్తం | 603.0 లక్షల టన్నులు |

## పెద్ద ఎత్తున మార్కెట్ విస్తరణ చర్యలు:

బొగ్గు ఉత్పత్తి ఎంత ముఖ్యమో, దానిని అమ్ముకోవడం కూడా అంతే ముఖ్యం. సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ సారథ్యంలో బొగ్గు మార్కెటును గత ఏడాదికాలంలో అనూహ్యమైన రీతిలో విస్తరింపజేయడం జరిగింది. విదేశీ బొగ్గు ధరల్లో వచ్చిన మార్పులు, బొగ్గుకు పోటీగా రంగంలోకి దిగిన 'పెట్‌కో' మరియు విదేశీ బొగ్గును ధీటుగా ఎదుర్కొంటు మన మార్కెటింగ్ శాఖ మన బొగ్గును ఆసాంతం మార్కెటింగ్ చేసుకోవడమేకాక డిమాండ్ కూడా వచ్చేలా చొరవచూపింది. 3 సంవత్సరాల క్రితం మన బొగ్గులో 70 శాతం మాత్రమే థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా అవుతుండగా నేడు అది 85 శాతానికి చేరుకుంది. ఒకప్పుడు 8 నుండి 10 థర్మల్ విద్యుత్ కేంద్రాలకు మాత్రమే బొగ్గు సరఫరా చేసిన కంపెనీ 2016-17 నాటికి దాదాపు 21 థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేస్తోంది.

## సింగరేణి బొగ్గు కావాలంటున్న కోలిండియా వినియోగదారులు

దక్షిణ భారతదేశంలోని విద్యుత్ సంస్థలకు బొగ్గు అందిస్తూ వస్తున్న సింగరేణి గత రెండేళ్ల కాలంలో తన మార్కెటింగ్ ప్రతిభతో కోలిండియా గనులు గల రాష్ట్రాలలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు కూడా బొగ్గు అందిస్తోంది. ఉదాహరణకు చంద్రపూర్‌లో కోలిండియాకు చెందిన డబ్లు.సి.ఎల్. గనులున్నప్పటికీ అక్కడ గల మహారాష్ట్ర థర్మల్ పవర్‌ప్లాంట్ వారు సింగరేణి బొగ్గును గత ఏడాది కాలంగా తీసుకుంటున్నారు. సౌత్ ఈస్ట్రన్ కోల్ ఫీల్డ్స్ గనుల ప్రక్కన గల ఎన్.టి.పి.సి. (కురియరేవా) మేథా పవర్ ప్లాంటుల వారు సింగరేణి బొగ్గును స్వీకరిస్తున్నారు. తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు కోలిండియా కంపెనీలతో ఇప్పటికే కోల్ లింకేజీలు ఉన్నప్పటికీ సింగరేణి సంస్థ నుండి బొగ్గు తీసుకోవడానికి ఒప్పందాలు చేసుకొంటున్నాయి. దేశంలో ఇతరులకన్నా ఖరీదైన బొగ్గు సింగరేణిదే అయినప్పటికీ సింగరేణి బొగ్గునే ఈ రాష్ట్రాల వారు కావాలని తీసుకోవడం వెనుక సింగరేణి ఇచ్చే భరోసా, ఆన్‌లైన్ మార్కెటింగ్ విధానం, మాట తప్పని రవాణా, మార్కెటింగ్‌శాఖ కృషి తదితరాలు కారణాలుగా కనిపిస్తున్నాయి.



శ్రీ ఎన్.శ్రీనివాస్ ఇ.డి. (కోల్‌మూమెంట్), జి.యం. మార్కెటింగ్ శ్రీ బి.కిషన్‌రావ్ సమక్షంలో తమిళనాడుకు చెందిన టాన్‌జెడ్‌కోతో 10 లక్షల టన్నుల బొగ్గు రవాణాకు ఎం.ఓ.యు.

సింగరేణి సంస్థ ఉత్పత్తి చేస్తున్న బొగ్గు దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుంది. ప్రధానంగా మనం ఉత్పత్తి చేసే బొగ్గులో అధికభాగం అనగా 85 శాతం వరకూ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కొసమే వినియోగించబడుతుంది.

రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకే కాక ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి 8 రాష్ట్రాలలోని థర్మల్ విద్యుత్తు కేంద్రాలకు కూడా మన బొగ్గు సరఫరా అవుతోంది. తద్వారా లక్షల మిలియను యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది. అది ఆ ప్రాంత వికాసానికి ఎంతగానో తోడ్పడుతోంది. ఇదికాక మనం ఉత్పత్తి చేసే బొగ్గులో దాదాపు 15 శాతం కాప్టివ్ పవర్ ప్లాంటులకు, ఇనుము, సిమెంటు, పేపర్, ఫార్మా, ఎరువులు, సిరమిక్స్ వంటి కర్మాగారాలకు కూడా సరఫరా అవుతోంది. తద్వారా ఆ కర్మాగారాల నుండి ఉత్పత్తులు జరగడానికి మన కంపెనీ దోహదపడుతోంది. ఈ విధంగా చూస్తే మనం ఉత్పత్తి చేసే బొగ్గు మనకే కాక దాదాపు 1000కి పైగా పరిశ్రమలకు ఎంతో మేలు చేస్తోందని గమనించాలి.

| క్ర.సం. | రాష్ట్రం | సంస్థ | థర్మల్ విద్యుత్ కేంద్రం | సరఫరాచేసిన బొగ్గు |
|---|---|---|---|---|
| 1 | తెలంగాణా | కె.టి.పి.యస్. | పాల్వంచ | 89.95 లక్షల టన్నులు |
| | | బి. పవర్‌హౌజ్ | రామగుండం | 3.30 లక్షల టన్నులు |
| | | కాకతీయ థర్మల్ పవర్ స్టేషన్ | భూపాలపల్లి | 40.91 లక్షల టన్నులు |
| | | సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు | జైపూర్ | 26.23 లక్షల టన్నులు |
| | | ఎన్.టి.పి.సి. | రామగుండం | 124.27 లక్షల టన్నులు |
| 2 | ఆంధ్రప్రదేశ్ | వి.టి.పి.యస్. | విజయవాడ | 39.27 లక్షల టన్నులు |
| | | రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంటు | ముద్దనూరు | 31.14 లక్షల టన్నులు |
| | | ఎన్.టి.పి.సి. (సింహాద్రి) | వైజాగ్ | 24.02 లక్షల టన్నులు |
| | | దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్రాజెక్టు | కృష్ణపట్నం | 1.26 లక్షల టన్నులు |
| 3 | మాహారాష్ట్ర | కొరాడి థర్మల్ పవర్ స్టేషన్ | కొరాడి | 11.40 లక్షల టన్నులు |
| | | పర్లి థర్మల్ పవర్ స్టేషన్ | పర్లి | 3.95 లక్షల టన్నులు |
| | | చంద్రాపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ | చంద్రాపూర్ | 19.23 లక్షల టన్నులు |
| | | కాపర్‌ఖేడా థర్మల్ పవర్ ప్లాంట్ | కాపర్‌ఖేడా | 7.88 లక్షల టన్నులు |
| | | బుసావెల్ థర్మల్ ప్లాంట్ | బుసావెల్ | 2.90 లక్షల టన్నులు |
| 4 | మధ్యప్రదేశ్ | ఎన్.టి.పి.సి. | మేదా | 2.27 లక్షల టన్నులు |
| | | ఎన్.టి.పి.సి. | భిలాయ్ | 0.40 లక్షల టన్నులు |
| 5 | కర్ణాటక | రాయచూర్ థర్మల్ పవర్ ప్లాంట్ రాయచూర్ | రాయచూర్ | 38.00 లక్షల టన్నులు |
| | | బళ్లారి సూపర్ థర్మల్ పవర్‌ప్లాంట్ | బళ్లారి | 26.69 లక్షల టన్నులు |
| | | ఎరామస్ థర్మల్ పవర్‌ప్లాంట్ | ఎరామస్ | 3.73 లక్షల టన్నులు |
| | | ఎన్.టి.పి.సి. | కుడ్గి | 0.82 లక్షల టన్నులు |
| 6 | హర్యానా | ఇందిరాగాంధీ సూపర్ థర్మల్ పవర్‌ప్లాంట్ | జజ్జార్ | 1.00 లక్షల టన్నులు |

# 2016-17 వార్షిక లక్ష్యాలను అధిగమించిన సింగరేణి

**106 శాతంతో ఉత్పత్తి - 105 శాతంతో బొగ్గు రవాణా, గత ఏడాది బొగ్గు ఉత్పత్తిపై 2 శాతం వృద్ధి, బొగ్గు రవాణాలో 4 శాతం వృద్ధి, ఓవర్ బర్డెనులో 2 శాతం వృద్ధి : సింగరేణీయులకు సి అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ అభినందనలు**





సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఆర్థిక సంవత్సరం బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓ.బి. తొలగింపుల్లో మరోసారి తన సామర్థ్యాన్ని నిరూపిస్తూ తన చరిత్రలోనే అత్యధిక రికార్డులతో వార్షిక లక్ష్యాలను సాధించింది. ఈ ఏడాదికి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిస్తూ బొగ్గు ఉత్పత్తిలో 106 శాతం, బొగ్గు రవాణాలో 105 శాతం సాధించింది. ఈ క్రమంలో చివరి మూడు నెలల కాలంలో సగటున 20 శాతం వృద్ధితో పురోగమించింది కంపెనీ. ఈ ఫిబ్రవరి, మార్చి నెలల్లో గత ఏడాది ఇదే కాలంలో సాధించిన ఉత్పత్తిపై వరుసగా 26 శాతం, 22.4 శాతం వృద్ధిని సాధించడం విశేషం. గత ఏడాది సింగరేణి సంస్థ 603 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా ఈ ఏడాది 614 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి 2శాతం వృద్ధిని సాధించింది. గత ఏడాది 586 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసిన కంపెనీ ఈ ఏడాది 608 లక్షల టన్నుల రవాణాతో 4 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది బొగ్గు రవాణా జరిపిన రైలుబండ్ల సంఖ్య 10,070 కాగా ఈ ఏడాది 10,340 రేకుల ద్వారా రవాణా జరిపింది కంపెనీ.

**2016-17 లక్ష్యాల సాధనలో సింగరేణి (లక్షల టన్నులలో)**

| విషయం | లక్ష్యం | సాధించినది | శాతం |
|---|---|---|---|
| బొగ్గు ఉత్పత్తి | 580 | 614 | 106 |
| బొగ్గు రవాణా | 580 | 608 | 105 |

**గత ఏడాదిపై ముందంజ**

| క్ర.సం. | విషయం | 2015-16 (లక్షల టన్నులు) | 2016-17 (లక్షల టన్నులు) | వృద్ధి |
|---|---|---|---|---|
| 1 | బొగ్గు ఉత్పత్తి | 603.8 | 614.0 | 2 |
| 2 | బొగ్గు రవాణా | 586.7 | 608.0 | 4 |
| 3 | ఓవర్ బర్డెన్ | 311.0 (మిలియన్ క్యూబిక్ మీటర్లు) | 317.0 (మిలియన్ క్యూబిక్ మీటర్లు) | 2 |

### లక్ష్యాల సాధనలో అగ్రస్థానం

లక్ష్యాల సాధనలో సింగరేణిలోని ఏరియాల్లో 111 శాతంలో బెల్లంపల్లి ఏరియా అగ్రస్థానంలో ఉంది. 108 శాతంతో రామగుండం-3 రెండవ స్థానంలో ఉండగా, 101 శాతంతో భూపాలపల్లి, 100 శాతంతో రామగుండం-1 లక్ష్యాల సాధనలో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. సింగరేణి టర్నోవర్ 2016-17లో 18,389 కోట్లు. గత ఏడాది టర్నోవర్ 16,516 కన్నా ఇది 11.3 శాతం అధికం.

### అందరికీ అభినందనలు : సి అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్

2016-17లో లక్ష్యాల సాధనలో రికార్డు స్థాయిలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణాను సాధించిన సింగరేణి కార్మికులకు, సూపర్ వైజర్లకు, అధికారులకు, సహకరించిన కార్మిక సంఘాలకు సంస్థ సి&ఎండి. శ్రీ ఎన్.శ్రీధర్ తన అభినందనలు తెలియజేశారు. ఇదే విధంగా 2017-18 నాటి లక్ష్యాలను కూడా సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తూ, ప్రోత్సాహాన్ని అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె.చంద్రశేఖర్‌రావు, ఇంధనశాఖ మంత్రి వర్యులు శ్రీ జి.జగదీష్‌రెడ్డి, ఇతర ప్రభుత్వాధికారులకు, బొగ్గు రవాణాకు తగినన్ని రైలుబండ్లు సరఫరా చేసి సహకరించిన రైల్వే శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

### రాష్ట్రానికి 4,651 మిలియను యూనిట్ల సింగరేణి విద్యుత్తు

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద నిర్మించిన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం 2016-17లో తన విద్యుత్తు ప్రక్రియ ప్రారంభించింది. ఏప్రియల్ 2017 వరకూ 5,004 మిలియను యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసి దానిలో 4,651 మిలియను యూనిట్లను తెలంగాణా రాష్ట్రాభివృద్ధికి అందించగలిగింది. ఈ క్రమంలో 2017 ఫిబ్రవరి నెలలో యూనిట్-2లో నూరుశాతం పి.ఎల్.ఎఫ్.ను, యూనిట్-1లో 90 శాతం పి.ఎల్.ఎఫ్.ను సాధించడం ఒక కొత్త విద్యుత్తు కేంద్రం సాధించిన అరుదైన జాతీయ రికార్డు.

| క్ర. సం. | ఏరియాపేరు | ఉత్పత్తి లక్ష్యం (లక్షల టన్నులు) | సాధించినది (లక్షల టన్నులు) | శాతం |
|---|---|---|---|---|
| 1 | బెల్లంపల్లి | 61.00 లక్షల టన్నులు | 67.67 లక్షల టన్నులు | 111 శాతం |
| 2 | రామగుండం-3 | 67.00 లక్షల టన్నులు | 72.29 లక్షల టన్నులు | 108 శాతం |
| 3 | భూపాలపల్లి | 34.30 లక్షల టన్నులు | 34.53 లక్షల టన్నులు | 101 శాతం |
| 4 | రామగుండం-1 | 61.20 లక్షల టన్నులు | 61.22 లక్షల టన్నులు | 100 శాతం |
| 5 | మణుగూరు | 94.35 లక్షల టన్నులు | 92.40 లక్షల టన్నులు | 98 శాతం |
| 6 | రామగుండం-2 | 67.90 లక్షల టన్నులు | 65.22 లక్షల టన్నులు | 96 శాతం |
| 7 | శ్రీరాంపూర్ | 49.50 లక్షల టన్నులు | 47.07 లక్షల టన్నులు | 95 శాతం |
| 8 | కొత్తగూడెం | 98.75 లక్షల టన్నులు | 91.81 లక్షల టన్నులు | 93 శాతం |
| 9 | ఇల్లందు | 52.30 లక్షల టన్నులు | 40.36 లక్షల టన్నులు | 77 శాతం |
| 10 | మందమర్రి | 41.80 లక్షల టన్నులు | 25.94 లక్షల టన్నులు | 62 శాతం |
| 11 | ఆద్రియాల | 32.50 లక్షల టన్నులు | 14.79 లక్షల టన్నులు | 46 శాతం |

# వరుసగా రెండోసారి మన సిఅండ్ఎం.డి.కి బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డు






సింగరేణి కాలరీస్ కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమ కార్యక్రమాల అమలులో సాధిస్తున్న అద్భుతమైన ప్రగతికి గుర్తింపుగా సంస్థ ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కు రాష్ట్ర కార్మికశాఖ వరుసగా రెండో సంవత్సరం కూడా 'బెస్ట్ మేనేజ్‌మెంట్' అవార్డును ప్రకటించింది. "మే"డే ఉత్సవాలలో భాగంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో కార్మిక మరియు హోం శాఖ మంత్రి శ్రీ నాయిని నర్సింహారెడ్డి ఈ అవార్డును ఛైర్మన్ తరపున హాజరైన ఎస్టోటూ సి అండ్ ఎం.డి. శ్రీ జె.నాగయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సి&ఎం.డి. సారథ్యంలో సంస్థ సాధిస్తున్న ప్రగతిని ప్రత్యేకించి కొనియాడారు.

ఉత్పత్తి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సింగరేణి అద్భుతంగా పనిచేస్తోందని అన్నారు. ఉద్యోగాల కల్పనలో అగ్రస్థానంలో ఉందని, వారసత్వ ఉద్యోగాల విషయంలో కూడా త్వరలోనే మరో నిర్ణయం వెలువడగలదని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ 2015-16లో 15శాతం వృద్ధిరేటుతో అత్యధిక ఉత్పత్తిని సాధించడంతో పాటు, బహుముఖ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన నేపథ్యంలో సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కు రాష్ట్ర ప్రభుత్వం వారు బెస్ట్‌మేనేజ్‌మెంట్ అవార్డును గత ఏడాది నిర్వహించిన "మే"డే ఉత్సవంలో అందజేయడం జరిగింది. అలాగే 2016-17లో కూడా ఉత్పత్తి వార్షిక లక్ష్యాలు సాధించడంతో పాటు సంక్షేమానికి పెద్దపీటవేస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేసిన నేపథ్యంలో రాష్ట్ర కార్మిక శాఖ ఈ ఏడాది కూడా సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్‌కు బెస్ట్ మేనేజ్‌మెంట్ అవార్డును ప్రకటించింది.

**సి&ఎం.డి. ధన్యవాదాలు**

తనకు బెస్ట్‌మేనేజ్‌మెంట్ అవార్డు ప్రకటించడం పట్ల సంస్థ సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ కార్మిక శాఖ మంత్రి శ్రీ నాయిని నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కె.చంద్రశేఖరరావు గారు ఎంతగానో సహకరిస్తున్నారనీ, కనుకనే తాము ఉత్తమ స్థాయిలో పనిచేయగలుగుతున్నామని చెప్పారు. ఈ అవార్డు సంస్థలోని అందరు కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు చెందుతుందని పేర్కొన్నారు.

# కొత్త క్వార్టర్ల నిర్మాణాలను పరిశీలించిన ఛైర్మన్ అండ్ ఎం.డి.





భూపాలపల్లి ఏరియాలో మంజూరు నగర్‌లో కార్మికుల కోసం నిర్మిస్తున్న 1000 క్వార్టర్ల నిర్మాణ ప్రగతిని సంస్థ ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఫిబ్రవరి 26వ తేదీన పరిశీలించారు. ఆయన చూపిన ప్రత్యేక చొరవ కారణంగా కేవలం 14 నెలల కాలంలోనే 322 క్వార్టర్ల నిర్మాణం పూర్తయింది. మొత్తం 1000 క్వార్టర్ల నిర్మాణం ఈ ఏడాది జూలైకి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు డైరెక్టర్ (పిఅండ్‌పి) శ్రీ ఎ.మనోహర్‌రావు, డైరెక్టర్ (పా మరియు ఫైనాన్స్) శ్రీ జె.పవిత్రన్ కుమార్, ఏరియా జియం శ్రీ పి.సత్తయ్య, జి.యం. (సిడియన్) శ్రీ జె.నాగయ్య, జి.యం. (సివిల్) శ్రీ రాంభద్రిరాజు, డివై జి.యం. (సివిల్ )శ్రీ శివరావు, నిర్మాణ ఏజెన్సీ కె.పి.సి. జి.యం. తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా 26వ కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ అథ్లెటిక్ మీట్






**26వ కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ అథ్లెటిక్ మీట్-2017కు సింగరేణి సంస్థ ఆతిథ్యం ఇచ్చింది. భూపాలపల్లి ఏరియాలో అంబేద్కర్ స్టేడియం గ్రౌండ్స్‌లో ఫిబ్రవరి 25,26 తేదీలలో పోటీలను భారీ స్థాయిలో నిర్వహించింది.**

కోలిండియా నుండి 8 కంపెనీలకు చెందిన అథ్లెట్లు, సింగరేణి అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీలను డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ బి.రమేష్‌కుమార్ ప్రారంభించారు. ముగింపు ఉత్సవానికి ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గౌ॥ శ్రీ మధుసూధనాచారి, మన సంస్థ సి అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి క్రీడలను నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడల అభివృద్ధికి సింగరేణి తగిన నిధులు ఇస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. రన్నింగ్, జంపింగ్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, షాట్‌పట్, ఆర్చరీలలో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మన డైరెక్టర్లు శ్రీ ఎ.మనోహర్‌రావు (పి అండ్ పి), శ్రీ జె.పవిత్రన్ కుమార్ (ఫైనాన్స్ మరియు పా), శ్రీ ఎస్.శంకర్ (ఇ అండ్ ఎం)లతో పాటు భూపాలపల్లి ఏరియా జి.యం. శ్రీ పి.సత్తయ్య, జి.ఎం. పర్సనల్ వెల్ఫేర్ అండ్ సి.ఎస్.ఆర్. శ్రీ మురళీసాగర్ కుమార్, తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం నుండి శ్రీ బి.వెంకట్రావు, శ్రీ కెంగెర్ల మల్లయ్య, ఎ.ఐ.టి.యు.సి. నుంచి శ్రీ వై.గట్టయ్య, హెచ్.ఎం.ఎస్. నుండి శ్రీ రియాజ్ అహ్మద్‌లు అతిథులుగా పాల్గొన్నారు.




పోటీలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ ఆపరేషన్స్



రన్నింగ్ పోటీలో సింగరేణి మరియు ఇతర కంపెనీల అథ్లెట్లు







"మేడే" నాడు కార్మికశాఖ మంత్రి శ్రీ నాయిని నర్సింహ్మారెడ్డి నుంచి 'శ్రమశక్తి' అవార్డులు స్వీకరించిన మన సింగరేణి కార్మిక నాయకులు శ్రీ ఆకునూరి కనకరాజు, శ్రీ బంటు సారయ్య, శ్రీ కాంతల కిషన్‌రెడ్డి

# అధిక పి.ఎల్.ఎఫ్‌తో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం కొత్త రికార్డులు





సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద నిర్మించిన సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అత్యధిక పి.ఎల్.ఎఫ్. (ప్లాంటు లోడ్ ఫ్యాక్టర్)తో రాష్ట్రంలోనే కాక దేశంలోని అనేక ఇతర విద్యుత్తు సంస్థల కన్నా ముందు నిలుస్తోంది.

సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఒక్కొక్కటి 600 మెగావాట్ల సామర్థ్యంగల యూనిట్లు రెండు ఉన్నాయి. ఫిబ్రవరి 2017లో యూనిట్-2లో 100 శాతం పి.ఎల్.ఎఫ్. నమోదు చేయగా యూనిట్-1లో అదే నెలకు 90 శాతం పి.ఎల్.ఎఫ్. నమోదు అయింది. మొత్తంమీద ఎస్.టి.పి.పి. 95 శాతం పి.ఎల్.ఎఫ్. సాధించింది. అలాగే ఏప్రియల్ నెలలో యూనిట్-1లో 100 శాతం పి.ఎల్.ఎఫ్. సాధించడం జరిగింది. పి.ఎల్.ఎఫ్.ను సాధారణ పరిభాషలో ఇలా చెప్పవచ్చు. ఒక ప్లాంటులో పూర్తి సామర్థ్యం మేర ఉత్పత్తి చేయబడిన విద్యుత్తును అదే స్థాయిలో వినియోగదారులు స్వీకరించగలిగినపుడు దానిని నూరు శాతం ప్లాంట్‌లోడ్ ఫ్యాక్టర్‌గా పేర్కొంటుంటారు. సింగరేణి విద్యుత్తు నాణ్యతతో, ఎటువంటి అంతరాయలు, హెచ్చు తగ్గులు లేక ఉత్పత్తి అవుతున్న నేపథ్యంలో తెలంగాణా డిస్కంలు మన విద్యుత్తును గరిష్ట స్థాయిలో స్వీకరిస్తున్నాయి. కనుక నూరుశాతం పి.ఎల్‌పెఫ్. నమోదు జరుగుతోంది. రాష్ట్రంలో, దేశంలో గల ఇదేస్థాయి (600 మెగావాట్లు)ప్లాంటుల్లో నూరుశాతం పి.ఎల్.ఎఫ్. నమోదు కావడం చాలా అరుదు. ఎండాకాలంలో రాష్ట్ర విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉన్న విషయాన్ని పరిగణలోనికి తీసుకొని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి గరిష్ఠ స్థాయిలో విద్యుత్తు ఉత్పాదన చేయడం జరిగిందని, ఈ క్రమంలో యూనిట్-1 మరియు యూనిట్-2ల నుండి 100 శాతం పి.ఎల్.ఎఫ్. సాధించామని సింగరేణి ఛైర్మన్ అండ్ ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. ఇందుకు శ్రమించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఆయన తన అభినందనలు తెలియజేశారు.

## ఇప్పటి వరకూ 5004 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి

కాగా సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రారంభం నుండి ఇప్పటి వరకూ 5004 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి చేయడం జరిగింది. దీనిలో 4651 మిలియన్ యూనిట్లు గజ్వేల్ పవర్‌గ్రిడ్‌కు అందించారు. తద్వారా తెలంగాణా రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో తాము సమకరిస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇకపై కూడా ఇదే విధంగా గరిష్ఠ ఉత్పాదనతో ముందుకు సాగాలని ఆయన ఎస్.టి.పి.పి. ఉద్యోగులను, అధికారులను కోరారు.

| యూనిట్ | ఉత్పత్తి (మిలియన్ యూనిట్లలో) | గ్రిడ్‌కు అందించినది (మిలియన్ యూనిట్లలో) |
|---|---|---|
| యూనిట్-1 | 2985.94 | 2773.83 |
| యూనిట్-2 | 2018.95 | 1877.96 |
| మొత్తం | 5004.89 | 4651.79 |





సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టులో జరిగిన 46వ జాతీయ రక్షణ వారోత్సవంలో బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్ ఇ&ఎం. శ్రీ ఎస్.శంకర్, ముఖ్య అతిథి డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ సి.హెచ్.కిషన్‌తో అధికారులు, సిబ్బంది.

# వివిధ ఏరియాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు



ఆడ్రియాల ప్రాజెక్ట్ & రామగుండం-3 ఏరియా బిట్టుపల్లి గ్రామంలో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఫిబ్రవరి 23వ తేదీన గౌరవ శాసనసభ్యులు (మంథని) శ్రీ పుట్ట మధుకర్ మరియు డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ బి.రమేష్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డుకు సింగరేణి సంస్థ సి.ఎస్.ఆర్. నిధుల క్రింద సుమారు 42 లక్షల 70 వేల రూపాయలను మంజూరు చేసింది.



గోలేటి టౌన్‌షిప్‌లో సింగరేణి ఆధ్వర్యంలో ఆధునీకరించిన సింగరేణి సూపర్‌బజార్‌ను డైరెక్టర్ పి&పి శ్రీ ఎ.మనోహర్‌రావు ప్రారంభించారు. సూపర్‌బజార్ ద్వారా అమ్మకాలను ప్రారంభించారు. ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జి.యం.శ్రీ కె.రవిశంకర్, సూపర్‌బజార్ యం.డి. శ్రీ జి.ఇ.యస్. ప్రకాశరావు, డి.యం. శ్రీ యం.సత్యనారాయణ, డైరెక్టర్ శ్రీ చిలుకరాములు, బ్రాంచి మేనేజర్ శ్రీ ఆర్.వి.తులసీరాం పాల్గొన్నారు.



ఫిబ్రవరి 1వ తేదీన డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ బి.రమేష్‌కుమార్ ఇల్లందు ఏరియా కోయగూడెం ఓ.సి.లో పర్యటించారు. ఈ సందర్భముగా కెఓసి పిట్-1లో విద్యుత్ సబ్ స్టేషన్ మరియు 60 టన్నుల వేబ్రిడ్జిని ప్రారంభించి పనితీరును పరిశీలించారు. అలాగే సింగరేణి కాలనీలో ఏర్పాటు చేసిన ఇండోర్ ఉడెన్ షటిల్ కోర్టును కూడా ప్రారంభించారు.




రామగుండం-2 ఏరియాలో ఓసిపి-3 ఫేస్-2 నుండి రామగుండం-1కి బొగ్గు రవాణాకు సిద్ధం చేసిన కొత్త సి.హెచ్.పి.ని డైరెక్టర్ (పి&పి) శ్రీ ఎ.మనోహర్‌రావు ఇటీవల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జి.యం. ఆర్.జి.-2 శ్రీ వి.విజయపాల్‌రెడ్డి, పిఓ ఓసిపి-3 శ్రీ కె.రమేష్, యన్ఓటు జి.యం. శ్రీ కె.రవిందర్,కార్మిక సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేసిన డైరెక్టర్లకు ఘనంగా వీడ్కోలు

సుదీర్ఘకాలం కంపెనీకి సేవలందించి ఏప్రియల్ 30న పదవీ విరమణ చేసిన శ్రీ బి.రమేష్‌కుమార్ (డైరెక్టర్ ఆపరేషన్స్)కు, మార్చి 31న పదవీ విరమణ చేసిన శ్రీ ఎ.మనోహర్‌రావు (డైరెక్టర్ పి&పి)లకు అన్ని ఏరియాలు, విభాగాలలో ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. డైరెక్టర్లతో పాటు వారి సతీమణులు శ్రీమతి విజయలక్ష్మి రమేష్‌కుమార్, శ్రీమతి విజయలక్ష్మి మనోహర్‌రావులను కూడా ఘనంగా సన్మానించారు. వీరి కృషిని అందరు కొనియాడారు.






# మంచిర్యాల ఆసుపత్రికి 18 లక్షల రూ॥ల విలువగల రక్తశుద్ధి యంత్రం అందజేత



మంచిర్యాల జిల్లాలో థలసేమియా సికిల్ సెల్ వ్యాధి గ్రస్తుల సౌకర్యం కోసం సింగరేణి యాజమాన్యం సుమారు 18 లక్షల రూపాయల విలువ గల 'సిరవ్ పెరిటైన్ మెషిన్'ను రెడ్‌క్రాస్ సోసైటీ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంకుకు అందజేసింది. మార్చి 28న మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమములో ఎం.ఎల్.ఎ. శ్రీ ఎన్.దివాకర్ రావు, శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ యస్.డి. ఎం. సుభాని ఈ యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ. మాట్లాడుతూ మంచిర్యాల, కోమరంభీం జిల్లాలో దాదాపు 400 నుండి 500 మంది థలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, వీరి రక్త మార్పిడికి కావలసిన యంత్రాలను సింగరేణి యాజమాన్యం సమకూర్చడం అభినందనీయం అని తెలిపారు. గతంలో 25 లక్షల విలువైన యంత్రాన్ని సింగరేణి సంస్థ సమకూర్చిందని, దీనికిగాను సంస్థ ఛైర్మన్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ ఛైర్మెన్ శ్రీమతి మామిడిశెట్టి వసుంధర, వైస్ చైర్మన్ శ్రీ నల్ల శంకర్, రెడ్ క్రాస్ సోసైటీ కన్వీనర్ శ్రీ మధుసూధన్‌రెడ్డి, టిబిజికెయస్ గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ కె.సురేందర్ రెడ్డి, డిజియం పర్సనల్ శ్రీ జె.కిరణ్, ఎస్వోటు జి.ఎం. శ్రీ పి.వి.సత్యనారాయణ, సీనియర్ ఎస్టేట్స్ మేనేజర్ శ్రీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేసిన 82 మంది బెల్లంపల్లి రీజియన్ రెస్క్యూ సిబ్బంది

మందమర్రి రెస్క్యూ స్టేషన్ పరిధిలోని రెస్క్యూ కార్మికులు 82 మంది థలసేమియా వ్యాధి బాధితుల సౌకర్యంకోసం ఏప్రియల్ 24న రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకొన్నారు. రెస్క్యూ సేవల్లో మంచి పేరు తెచ్చుకొన్న ఈ సిబ్బంది రక్తదానానికి ముందుకు రావడం గొప్ప విషయమని, రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో అతిథులుగా పాల్గొన్న ఏరియా జి.ఎం. శ్రీ ఎం.రాఘవులు, జి.ఎం. (సేఫ్టీ) శ్రీ జి.వెంకటేశ్వరరెడ్డి అభినందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు డా॥ ఎం.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో డి.వై.సి.ఎం.ఓ. శ్రీ మతి విజయలక్ష్మి, డా॥మధుకుమార్ మరియు సిబ్బంది సహకారంతో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఇటీవల మృతి చెందిన రెస్క్యూ సభ్యుడు యం.రంజిత్ యొక్క కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా బెల్లంపల్లి రీజియన్ రెస్క్యూ సభ్యులు స్వచ్ఛందంగా సమకూర్చిన లక్ష రూపాయల విరాళం చెక్కును జి.యం.లు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే రెస్క్యూ స్టేషన్ ఆవరణలో నెలకొల్పిన ఆధునిక రెస్క్యూ సభ్యుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. రెస్క్యూ ఇన్‌చార్జి శ్రీ జక్కారెడ్డి, సూపరింటిండెంట్ శ్రీ సలీం, థలసేమియా సోసైటీ అధ్యక్షులు శ్రీ కాసర్ల శ్రీనివాస్, గుర్తింపు సంఘం నాయకులు శ్రీ సంపత్, డిజిఎం. పర్సనల్ శ్రీ గోవిందరాజు పర్యావరణధికారి శ్రీ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రక్త దానం చేస్తున్న రెస్క్యూ సభ్యులు



రెస్క్యూ సభ్యుల వితరణ : లక్ష రూపాయల సహాయం



ఆధునిక రెస్క్యూ కార్మికుని విగ్రహావిష్కరణ

# సింగరేణికి కొత్త డైరెక్టర్ల నియామకం

## డైరెక్టర్ (ప్లానింగ్& ప్రాజెక్ట్స్)గా శ్రీ బి.భాస్కరరావు, డైరెక్టర్ ఆపరేషన్స్‌గా శ్రీ ఎస్.చంద్రశేఖర్

సింగరేణి సంస్థ సీనియర్ డైరెక్టర్ల పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీల్లో కొత్త డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి అధ్యక్షతన ఏర్పడిన ఉన్నతస్థాయి కమిటీ ఎంపిక చేసింది. ఈ ఎంపిక కమిటిలో ఇంకా స్పెషల్ చీఫ్ సెక్రటరి (రాష్ట్ర ఇంధనశాఖ), జాయింట్ సెక్రటరి (కేంద్ర బొగ్గు శాఖ), సింగరేణి సి&ఎం.డి. మరియు కోలిండియాకు చెందిన సౌత్ ఈస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ సి&ఎం.డి.లు సభ్యులుగా ఉన్నారు. మే 2, 2017న హైద్రాబాద్ సెక్రటేరియట్‌లో డైరెక్టర్ల పదవులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా, మొత్తం 10 మంది సింగరేణి సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూల్లో ప్రతిభ, నడవడిక, తదితర అనేక అంశాలను పరిగణలోనికి తీసుకొని కొత్త డైరెక్టర్లుగా ఇద్దరికి పదోన్నతులు కల్పించారు. డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్)గా శ్రీ బి.భాస్కరరావును, డైరెక్టర్ ఆపరేషన్స్‌గా శ్రీ యస్.చంద్రశేఖర్‌ను నియమించారు. శ్రీ బి.భాస్కరరావు ప్రస్తుతం జి.ఎం. (కార్పోరేట్ ప్లానింగ్ & ప్రాజెక్ట్సు)గా, శ్రీ యస్.చంద్రశేఖర్ ప్రస్తుత ఆడ్రియాల లాంగ్‌వాల్ ఏరియా జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు.



డైరెక్టర్ ప్లానింగ్ & ప్రాజెక్ట్స్‌గా నియుక్తులైన శ్రీ బి.భాస్కర్‌రావు సింగరేణిలో ఐ.టి., ఇ.ఆర్.పి. రంగ వ్యవస్థాపకుల్లో ప్రముఖులు. అలాగే ప్రతిష్టాత్మక ఆడ్రియాల లాంగ్‌వాల్‌కు తొలి సారథ్యం కూడా ఆయనదే!

1982లో కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైనింగ్‌లో గ్రాడ్యుయేసన్ పూర్తి చేసిన వెంటనే ఆయన ఇల్లందు జి.కె.-3లో ఎం.జి.టి.గా చేరారు. అనంతరం మేనేజరుగా కొత్తగూడెం5లో, శ్రీరాంపూర్-2 గనిలో పనిచేశారు. అనంతరం ఆర్.కె.-7 గనిలో ఏజెంటుగా పనిచేశారు. 1999లో మణుగూరుకు బదిలీ అయి అక్కడ గల పి.కె.ఓ.సి.-2, సి.ఓ.సి.లకు దాదాపు మూడున్నర సంవత్సరాలు పి.ఓ.గా సేవలందించారు. అలాగే ఆడ్రియాల లాంగ్‌వాల్‌కు జి.ఎం.గా ఆయన శంకుస్థాపన మొదలు ఉత్పత్తి ప్రారంభం వరకూ సేవలందించారు. 2015 నుండి ఆయన ఇప్పటి వరకూ జి.ఎం. (పి&పి) గా, జి.ఎం.(సి.పి.పి.)గా సేవలందించారు.

ఈ హోదాలో కొనసాగుతున్న ఆయన డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్సుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ బి.భాస్కర్‌రావు తన ధన్యవాదాలు తెలుపుతూ. రాష్ట్ర అవసరాలకు తగిన విధంగా ఉత్పత్తి ప్రణాళికలు రూపొందిస్తూ, సంస్థ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు.



డైరెక్టర్ ఆవరేషన్స్‌గా ఎంపికైన శ్రీ ఎస్.చంద్రశేఖర్ కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైనింగ్‌లో గ్రాడ్యుయేషన్ చదివారు. 1983లో గోదావరిఖని 7 ఇంక్లైనులో మైనింగ్ గ్యాడ్యుయేట్ ట్రైనీగా చేరిన ఆయన తొలి రోజుల్లోనే లాంగ్‌వాల్ టెక్నాలజీలో పనిచేశారు. 1985-91 వరకూ జి.డి.కె-9లో అండర్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసి, పదోన్నతిపై 1991-99లో జి.డి.కె.-11ఎ లో మేనేజర్‌గా పనిచేశారు. 1999 నుండి 2002 వరకూ జిడికె9, 10, 10ఎ గనుల్లో ఏజెంటుగా పనిచేశారు. ఆయన ప్రతిభను గుర్తించిన యాజమాన్యం 2002లో హైద్రాబాద్ సి&ఎం.డి కి స్టాఫ్ ఆఫీసర్‌గా నియమించింది. ఆ హోదాతో పాటు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా ఆయన 2015 వరకూ, నాటి ఛైర్మెన్లు శ్రీ ఆర్.హెచ్.ఖ్వాజా, శ్రీ నర్సింగరావు, శ్రీ సుతీర్థ భట్టాచార్యల వద్ద పనిచేశారు. లాంగ్‌వాల్‌లో గల అపార అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సి&ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్ ఆయన్ను ఆడ్రియాల లాంగ్‌వాల్ జి.ఎం.గా 2015లో నియమించారు.

అదే హోదాలో కొనసాగుతున్న ఆయన డైరెక్టర్ ఆపరేషన్స్‌గా ఎంపికయ్యారు. తనను డైరెక్టర్ ఆపరేషన్స్‌గా ఎంపిక చేసినందుకు శ్రీ ఎస్.చంద్రశేఖర్ తన ధన్యవాదాలు తెలిపారు. సంస్థ అభివృద్ధికి శాయశక్తులా పనిచేస్తానని ఆయన తెలియజేశారు.






కొత్త డైరెక్టర్లుకు అభినందనలు తెలుపుతున్న మాజీ డైరెక్టర్లు

# రక్షణ చైతన్యాన్ని నింపిన



ముగింపు ఉత్సవంలో జ్యోతి ప్రజల్వన




రక్షణ సావనీర్ విడుదల చేస్తున్న అధికారులు

శ్రీరాంపూర్ ఏరియాలో 49వ రక్షణ వారోత్సవాల ముగింపు వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ శ్రీ ఎస్.కె.దత్తా, అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) శ్రీ బి.రమేష్‌కుమార్, డైరెక్టర్ (పి&పి) శ్రీ ఎ.మనోహర్‌రావు, డైరెక్టర్ (ఇ&యం) శ్రీ ఎస్.శంకర్, గుర్తింపు కార్మిక సంఘం నాయకులు శ్రీ బి.వెంకట్రావు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు శ్రీ వై.గట్టయ్య, శ్రీ రియాజ్‌అహ్మద్, సి.యం.ఓ.ఎ.ఐ. నాయకులు శ్రీ కృష్ణప్రసాద్, సి.జి.ఎం. (సేఫ్టీ) శ్రీ సుగుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఏరియా జి.ఎం. శ్రీ ఎస్.డి.ఎం. సుభానీ సభకు స్వాగతం పలికారు. ముఖ్య అతిథి తన సందేశమిస్తూ సింగరేణి సంస్థ రక్షణపై తీసుకుంటున్న చర్యలను అభినందించారు. పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకూ గల ఉద్యోగులు రక్షణ సూత్రాలు



మణుగూరులో



ఆడ్రియాలలో



కొత్తగూడెంలో



మందమర్రిలో





# 49వ రక్షణ వారోత్సవాలు




రక్షణలో ప్రతిభకు పురస్కారం




ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఆచరిస్తే ప్రమాదరహిత కంపెనీగా సింగరేణి మారుతుందన్నారు. అతిథులందరూ రక్షణ ఆవశ్యకతపై తమ సందేశాలనిచ్చారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఓవరాల్ ఉత్తమ భూగర్భ గనులుగా జి.డి.కె.11, జి.డి.కె.10 వకీలుపల్లి, కె.కె.5, ఆర్కె.8 గనులు, ఉత్తమ ద్వితీయ భూగర్భ గనులుగా ఆర్కె.6, జి.డి.కె.5, జి.డి.కె2&2ఎ, ఐ.కె.1ఎ, కె.కె.1, గనులు బహుమతులందుకొన్నాయి. ఓ.సి.గనుల్లో పి.కె. ఓ.సి., శ్రీరాంపూర్ ఓ.సి. ప్రథమ బహుమతులను, ఆర్.జి.ఓ.సి.-1, జి.కె.ఓ.సి. గనులు ద్వితీయ బహుమతులు సాధించాయి. ఈ వేడుకల్లోని ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించాయి. వివిధ ఏరియాలలో జరిగిన రక్షణ వారోత్సవాల చిత్ర మాలిక ఈ దిగువన చూడవచ్చు.



రామగుండం - 3 లో



బెల్లంపల్లిలో



రామగుండం - 1 లో



శ్రీరాంపూర్‌లో





# 2016 - 17లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఏరియాలు

2016-17 లో మన సంస్థ 613.36 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఏరియాలు గనులు తమ వంతుగా అత్యు త్తమ పనితీరు ను ప్రదర్శించాయి. అత్యుత్తమంగా పనిచేసిన ఏరియాలు, గనులు, యంత్రాలు, విభాగాలకు అభినందనలు తెలుపుతూ ఆ వివరాలను విజేతల ఫోటోలతో సహా ఈ ప్రత్యేక సంచికలో సమర్పిస్తున్నాము.

## బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యాల సాధనలో అత్యుత్తమ ఏరియాలు

ప్రథమ స్థానం

### బెల్లంపల్లి

లక్ష్యం : 61.0 లక్షల టన్నులు
సాధించినది : 67.67 లక్షల టన్నులు

**111 శాతం**



ద్వితీయ స్థానం

### రామగుండం-3

లక్ష్యం : 67.0 లక్షల టన్నులు
సాధించినది : 72.29 లక్షల టన్నులు

**108 శాతం**



## పరిమాణంలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేసిన ఏరియాలు

ప్రథమ స్థానం

### మణుగూరు

**92.41 లక్షల టన్నులు**



ద్వితీయ స్థానం

### కొత్తగూడెం

**91.81 లక్షల టన్నులు**



# లక్ష్యాల సాధనలో అత్యుత్తమ ఓ.సి గనులు

ప్రథమ స్థానం

## డోర్లి ఓసి.1

(బెల్లంపల్లి ఏరియా)

లక్ష్యం : 18 లక్షల టన్నులు

సాధించినది : 26.26 లక్షల టన్నులు

**146 శాతం**



ద్వితీయ స్థానం

## జి.కె. ఓసి.1

(కొత్తగూడెం ఏరియా)

లక్ష్యం : 27 లక్షల టన్నులు

సాధించినది : 32.42 లక్షల టన్నులు

**120 శాతం**



# పరిమాణంలో అత్యధిక బొగ్గు ఉత్పత్తి చేసిన ఓసి గనులు

ప్రథమ స్థానం

## పి.కె.ఓ.సి.

(మణుగూరు ఏరియా)

**87.34**

లక్షల టన్నుల ఉత్పత్తి



ద్వితీయ స్థానం

## ఆర్.జి. ఓ.సి.3

(రామగుండం-2 ఏరియా)

**60.14**

లక్షల టన్నుల ఉత్పత్తి



# ఓ.బి. తొలగింపు లక్ష్యాల సాధనలో అత్యుత్తమ ఓ.సి గనులు

**ప్రథమ స్థానం**

## ఆర్.జి.ఓ.సి.-3

(రామగుండం-2 ఏరియా)

**176.95**

లక్షల క్యూబిక్ మీటర్లు



**ద్వితీయ స్థానం**

## ఆర్.జి.ఓ.సి.1

(రామగుండం-3 ఏరియా)

**158.82**

లక్షల క్యూబిక్ మీటర్లు



# కంపెనీ తరపున ఓ.బి. తొలగింపులో అత్యుత్తమ ఏరియాలు

**ప్రథమ స్థానం**

## రామగుండం-3

లక్ష్యం : 260.10 లక్షల క్యూబిక్ మీటర్లు

సాధించినది : 219.75 లక్షల క్యూబిక్ మీటర్లు

**84 శాతం**

**ద్వితీయ స్థానం**

## రామగుండం-2

లక్ష్యం : 212.70 లక్షల క్యూబిక్ మీటర్లు

సాధించినది : 176.95 లక్షల క్యూబిక్ మీటర్లు

**83 శాతం**

# అత్యుత్తమ ఉత్పత్తి సాధించిన షవల్స్ (యంత్రం సగటున రోజుకి సాధించినది. మిలియన్ క్యూబిక్ మీటర్లలో)

| క్ర.సం. | షవల్ | మొదటి స్థానం | ద్వితీయ స్థానం |
|---|---|---|---|
| 1 | 12క్యూ.మీ. | ఆర్.జి.ఓ.సి.3 7612 మి.క్యూ.మీ. | ఆర్.జి.ఓ.సి.1 6437 మి.క్యూ.మీ. |
| 2 | 11క్యూ.మీ. | ఆర్.జి.ఓ.సి.1 10,436 మి.క్యూ.మీ. | ఆర్.జి.ఓ.సి.3 9526 మి.క్యూ.మీ. |
| 3 | 10క్యూ.మీ. | ఆర్.జి.ఓ.సి.1 6122 మి.క్యూ.మీ. | ఆర్.జి.ఓ.సి.3 5463 మి.క్యూ.మీ. |
| 4 | 6.5క్యూ.మీ. | ఆర్.జి.ఓ.సి.3 3704 మి.క్యూ.మీ. | పి.కె.ఓ.సి. 3486 మి.క్యూ.మీ. |
| 5 | 5క్యూ.మీ. | పి.కె.ఓ.సి. 3973 మి.క్యూ.మీ. | ఆర్.జి.ఓ.సి.3 3798 మి.క్యూ.మీ. |
| 6 | 3క్యూ.మీ. | జె.వి.ఆర్.ఓ.సి. 3569 మి.క్యూ.మీ. | జె.కె.5 ఓ.సి. 2874 మి.క్యూ.మీ. |



# ఓ.సి. గనుల్లో 12 క్యూబిక్ మీటర్ల షవల్స్‌లో అత్యుత్తమ గనులు

**ప్రథమ స్థానం**

## ఆర్.జి.ఓ.సి.-3
(రామగుండం-2 ఏరియా)

**సగటున రోజుకు యంత్రానికి 7612 క్యూబిక్ మీటర్లు**



**ద్వితీయ స్థానం**

## ఆర్.జి.ఓ.సి.-1
(రామగుండం-3 ఏరియా)

**సగటున రోజుకు యంత్రానికి 6437 క్యూబిక్ మీటర్లు**



# యంత్రాలపై అత్యుత్తమ ప్రతిభ చూపిన సింగరేణీయులు

| క్ర.సం. | ఏరియా | కార్మికుని పేరు | గని పేరు | పనిచేసిన యంత్రం | సాధించినది |
|---|---|---|---|---|---|
| 1 | కొత్తగూడెం | శ్రీ పి.రంగరావు | జె.వి.ఆర్. ఓ.పి.సి-1 | షవల్ ఆపరేటర్ | 20,997 ట్రిప్పులు |
| 2 | | శ్రీ ఇ.సంజీవరావు | జె.వి.ఆర్. ఓ.పి.సి-1 | డంపర్ ఆపరేటర్ | 6128 ట్రిప్పులు |
| 3 | | శ్రీ బండి మల్లయ్య | వికె-7 ఇంక్లైన్ | ఎల్.హెచ్.డి. ఆపరేటర్ | 28,397 టన్నులు |
| 4 | ఇల్లందు | శ్రీ గోపకారి ఆనంద్ | జె.కె.ఓ.సి. | డంపర్ ఆపరేటర్ | 4936 ట్రిప్పులు |
| 5 | | శ్రీ లింగాల ఆదమ్ | జె.కె.ఓ.సి. | షవల్ ఆపరేటర్ | 16,378 ట్రిప్పులు |
| 6 | మణుగూరు | శ్రీ కొడుకుల సత్యనారాయణ్ | పి.కె.ఓ.సి.-2 | షవల్ ఆపరేటర్ | 10,367 ట్రిప్పులు |
| 7 | | శ్రీ బెల్లం వెంకటేశ్వర్లు | పి.కె.ఓ.సి.-2 | డంపర్ ఆపరేటర్ | 2,822 ట్రిప్పులు |
| 8 | | శ్రీ జి.నర్సింహారావ్ | పి.కె.ఓ.సి.-2 | డ్రిల్ ఆపరేటర్ | 41,207 మీటర్లు |
| 9 | ఆర్.జి.-1 | శ్రీ తోట కిష్టయ్య | జి.డి.కె-1 | ఎస్.డి.ఎల్. ఆపరేటర్ | 14,095 టబ్బులు |
| 10 | | శ్రీ కల్వాల చంద్రయ్య | జి.డి.కె-5 | ఎల్.హెచ్.డి. ఆపరేటర్ | 28,266 టన్నులు |
| 11 | | శ్రీ పెయ్యల శ్రీనివాస్ | జి.డి.కె-11 | సి.యం. ఆపరేటర్ | 1,34,058 ట్రిప్పులు |
| 12 | | శ్రీ గుగులోత్ పెంటయ్య | జి.డి.కె-11 | రామ్‌కార్ ఆపరేటర్ | 67,029 ట్రిప్పులు |
| 13 | | శ్రీ రేణికుంట్ల తిరుపతి | యం.ఓ.సి.పి | షవల్ ఆపరేటర్ | 12,015 ట్రిప్పులు |
| 14 | | శ్రీ గాజుల వెంకటస్వామి | యం.ఓ.సి.పి | డంపర్ ఆపరేటర్ | 3,277 ట్రిప్పులు |
| 15 | ఆర్.జి.-2 | శ్రీ పుసుకుల చంద్రయ్య | వి.కె.పి. మైన్ | ఎల్.హెచ్.డి. ఆపరేటర్ | 22,572 టన్నులు |
| 16 | | శ్రీ ఇ.భాస్కర్‌రావ్ | ఓ.సి.-3 | షవల్ ఆపరేటర్ | 22,987 ట్రిప్పులు |
| 17 | | శ్రీ యం.డి.రహెమతుల్లా | ఓ.సి.-3 | డంపర్ ఆపరేటర్ | 4825 ట్రిప్పులు |
| 18 | ఆర్.జి.-3 | శ్రీ మహ్మద్ చోటెమియా | ఆర్.జి.ఓ.సి.-1 | షవల్ ఆపరేటర్ | 24,026 ట్రిప్పులు |
| 19 | | శ్రీ బోగా శంకరయ్య | ఆర్.జి.ఓ.సి.-1 | డంపర్ ఆపరేటర్ | 4399 ట్రిప్పులు |
| 20 | భూపాలపల్లి | శ్రీ సిరంశెట్టి వెంకటేశం | కె.టి.కె.-5 ఇంక్లైన్ | ఎస్.డి.ఎల్. ఆపరేటర్ | 9457 టబ్బులు |
| 21 | | శ్రీ జిదుల సాంబమూర్తి | కె.టి.కె. ఓ.సి. | షవల్ ఆపరేటర్ | 11,700 ట్రిప్పులు |
| 22 | | శ్రీ సూరం శ్రీహరి | కె.టి.కె. ఓ.సి. | డంపర్ ఆపరేటర్ | 2138 ట్రిప్పులు |
| 23 | అడ్రియాల | శ్రీ పెద్దపల్లి శంకర్ | జి.డి.కె.-10 | ఎల్.హెచ్.డి. ఆపరేటర్ | 15,942 టన్నులు |
| 24 | బెల్లంపల్లి | శ్రీ టి.చంద్రమౌళి | డోర్లి ఓ.సి.-1 | షవల్ ఆపరేటర్ | 17,388 ట్రిప్పులు |
| 25 | | శ్రీ బొంగు వెంకటేశ్ | ఖైరిగూడ ఓ.సి. | డంపర్ ఆపరేటర్ | 3052 ట్రిప్పులు |
| 26 | మందమర్రి | శ్రీ కె. జెస్సీరాజు | కె.కె.-5 | ఎస్.డి.ఎల్. ఆపరేటర్ | 10,144 టబ్బులు |
| 27 | | శ్రీ మెహమ్మద్ ముస్తాఫ | ఆర్.కె. ఓ.సి. | షవల్ ఆపరేటర్ | 9134 ట్రిప్పులు |
| 28 | | శ్రీ పల్లె సమ్మయ్య | ఆర్.కె. ఓ.సి. | డంపర్ ఆపరేటర్ | 3614 ట్రిప్పులు |
| 29 | శ్రీరాంపూర్ | శ్రీ ఎ. లక్ష్మణ్ | ఆర్.కె.ఎన్.టి. | ఎస్.డి.ఎల్. ఆపరేటర్ | 13,178 టబ్బులు |
| 30 | | శ్రీ తూటి చిన్నయ్య | ఎస్.ఆర్.పి. ఓ.సి.పి. | డంపర్ ఆపరేటర్ | 2402 ట్రిప్పులు |
| 31 | | శ్రీ భాస్కర్ల శ్రీనివాస్ | ఎస్.ఆర్.పి. ఓ.సి.పి. | షవల్ ఆపరేటర్ | 14,496 ట్రిప్పులు |





# భూగర్భ గనుల్లో అధికోత్పత్తి సాధించిన గనులు

ప్రథమ స్థానం

**ఆడ్రియాల లాంగ్‌వాల్**

**12.01 లక్షల టన్నులు**




ద్వితీయ స్థానం

**జి.డి.కె.-11**

(రామగుండం-1)

**6.47 లక్షల టన్నులు**



# భూగర్భ గనుల్లో వార్షిక లక్ష్యాల సాధనలో గనులు

ప్రథమ స్థానం

**ఆర్.కె.- 6**

(శ్రీరాంపూర్ ఏరియా)

లక్ష్యం : 39 లక్షల టన్నులు

సాధించినది : 46.22 లక్షల టన్నులు

**119 శాతం**



ద్వితీయ స్థానం

**ఆర్.కె.- 5**

(శ్రీరాంపూర్ ఏరియా)

లక్ష్యం : 24 లక్షల టన్నులు

సాధించినది : 44.50 లక్షల టన్నులు

**111 శాతం**



# అత్యధిక పరిమాణంలో బొగ్గు రవాణా జరిపిన సి.హెచ్.పి.లు

ప్రథమ స్థానం

## రుద్రంపూర్ సి.హెచ్.పి

(కొత్తగూడెం ఏరియా)

**86.25**

లక్షల టన్నుల బొగ్గు రవాణా



ద్వితీయ స్థానం

## ఆర్.జి.ఓ.సి.1 సి.హెచ్.పి

(రామగుండం-3 ఏరియా)

**85.05**

లక్షల టన్నుల బొగ్గు రవాణా



# వివిధ టెక్నాలజీల్లో అత్యుత్తమ గనులు

### ఎస్.డి.ఎల్స్‌లో ఉత్తమ పనితీరు కనపర్చిన గనులు

ప్రథమ స్థానం

## ఆర్.కె.న్యూటెక్

(శ్రీరాంపూర్ ఏరియా)

సగటున రోజుకు యంత్రానికి

**138 టన్నులు**



ద్వితీయ స్థానం

## ఐ.కె. 1ఎ

(శ్రీరాంపూర్ ఏరియా)

సగటున రోజుకు యంత్రానికి

**134.3 టన్నులు**



# ఎల్.హెచ్.డి. లలో ఉత్తమ పనితీరు కనబర్చిన గనులు

## ఎల్.హెచ్.డి. 811 మోడల్

ప్రథమ స్థానం

**కాసిపేట గని**
(మందమర్రి)
సగటున రోజుకు యంత్రానికి
**159 టన్నులు**



ద్వితీయ స్థానం

**వకీలుపల్లి**
(రామగుండం-2)
సగటున రోజుకు యంత్రానికి
**114 టన్నులు**



# ఎల్.హెచ్.డి. లలో ఉత్తమ పనితీరు కనబర్చిన గనులు

## ఎల్.హెచ్.డి. 912 మోడల్

ప్రథమ స్థానం

**జి.డి.కె.-5**
(రామగుండం-1 ఏరియా)
సగటున రోజుకు యంత్రానికి
**243టన్నులు**



ద్వితీయ స్థానం

**వి.కె.-7**
(కొత్తగూడెం ఏరియా)
సగటున రోజుకు యంత్రానికి
**232 టన్నులు**



# రామగుండం-1 పరిధిలో జనగామ గ్రామ చెరువులో పూడిక తీత





సమీప గ్రామాల అభివృద్ధిలో భాగంగా రామగుండం ఏరియా పరిధిలోని జనగామ గ్రామానికి చెందిన సాగునీటి చెరువులో భారీ స్థాయిలో పూడికతీసే పనులను చేపట్టింది యాజమాన్యం. జనగామ ప్రజల అభ్యర్థన మేరకు ఏరియా సి.జి.యం. శ్రీ సి. హెచ్.వెంకటేశ్వరరావు సారథ్యంలో ఈ పూడికతీత పనులకు రంగం సిద్ధం చేశారు. మార్చి 8వ తేదీన ముఖ్య అతిథిగా డైరెక్టర్ పి&పి శ్రీ ఎ.మనోహర్‌రావు, గోదావరిఖని నగర్‌మేయర్ శ్రీ కొంకటి లక్ష్మీనారాయణలు పాల్గొని భూమిపూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. డైరెక్టర్ పి&పి శ్రీ ఎ.మనోహర్‌రావు మాట్లాడుతూ సింగరేణి సంస్థ చేపడుతున్న ఈ కార్యక్రమం వల్ల 500 ఎకరాలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందగలదన్నారు. సింగరేణి సంస్థ సమీప గ్రామాల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు అనేకం చేపడుతుందన్నారు. రైతులు పూడికగా తీసిన సారవంతమైన మట్టిని తమ పొలాలకు ఎరువుగా వినియోగించుకొని లాభ పడాలని కోరారు. మేయర్ శ్రీ కె.లక్ష్మీనారాయణ సింగరేణి సంస్థ పూడికతీత పనులకు ముందుకు రావడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. 386 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణం గల ఈ చెరువులో 139 మిలియన్ గ్యాలన్ల నీటి నిలవ సామర్థ్యం కలిగి ఉంది. కానీ పై పూడిక పేరుకుపోయి ఉండటం వలన నీటి సామర్థ్యం పూర్తి స్థాయిలో ఉండటంలేదు. దీనిని గమనించిన యాజమాన్యం 4.10 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీయాలని నిర్ణయించింది. దీనివలన సామర్థ్యం 141.2 మి.గ్యాలన్లకు పెరుగుతుంది. కార్యక్రమంలో ఇంకా టిబిజికెయస్ నాయకులు కెంగెర్ల మల్లయ్య, హెచ్.యం.యస్. ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, సియంఓగా నాయకులు పి.శ్రీనివాస్, డిజియం (పర్సనల్) హన్మంతరావు, డిజియం సివిల్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కంపెనీకి చెందిన రెండు షవల్స్, 4 డంపర్లు, 2 డోజర్లతో పూడికతీత పనులు ప్రారంభించారు.

# కంపెనీ ఆసుపత్రిలో విజయవంతంగా పలు క్లిష్టమైన ఆపరేషన్లు



కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి వైద్య నిపుణులు కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా అరుదైన ఆపరేషన్లు నిర్వహిస్తూ ప్రశంసలందుకొంటున్నారు. చీఫ్‌మెడికల్ ఆఫీసర్ శ్రీ ప్రసన్నసింహా ఆధ్వర్యంలో ఆర్థో విభాగానికి చెందిన ఆర్థో సర్జన్లు ఇటీవల ఇద్దరు కార్మికులకు మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్లు, మరో కార్మికునికి వెన్నెముకకు చెందిన మరో కష్టమైన ఆపరేషన్‌ను కూడా విజయవంతంగా నిర్వహించారు. సాధారణంగా ఇటువంటి ఆపరేషన్లు చేయించుకోవడానికి కార్మికులు తమను హైద్రాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రులకు పంపించాల్సిందిగా కోరుతుంటారు. కానీ సింగరేణి ఆసుపత్రుల్లో కూడా ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించి తమ సత్తాను చాటుకున్నారు మన సింగరేణి వైద్య నిపుణులు. వివరాలు ఇలా ఉన్నాయి.

మోకాలి కీళ్లు అరిగిపోయి, పూర్తిగా నడవలేని స్థితిలో ఆసుపత్రిలో చేరిన శ్రీరాంపూర్-3 గని కోల్ కట్టర్ శ్రీ రామచంద్రారెడ్డి, అలాగే జి.డి.కె-2 ఇంక్లైన్‌లో పనిచేసే పోషం అనే కార్మికులకు మన కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రిలో ఇటీవల విజయవంతంగా మోకాలు కీలు రిప్లేస్‌మెంట్ ఆపరేషన్‌ను సి.ఎం.ఓ. శ్రీ ప్రసన్నసింహా ఆధ్వర్యంలో మన సింగరేణి ఆర్థో శస్త్ర చికిత్స వైద్య నిపుణులు శ్రీ ఆరిఫ్‌అహ్మద్, వారి బృంధం విజయవంతంగా నిర్వహించింది. ఆపరేషన్ జరిగిన తెల్లారే ఈ ఇద్దరు కార్మికులు తమంతటతాము నడవగలిగారు. దీనిపై పోషం, రామ చంద్రారెడ్డి తమ సంతోషం ప్రకటించారు. కాగా భూపాలపల్లి కె.టి.కె.-2లో కోల్ ఫిల్లర్‌గా పనిచేసే ఎ.లక్ష్మయ్య వెన్నెముక పూసలు పక్కకి తొలగి తీవ్ర నొప్పితో, నిలబడలేని స్థితిలో ఆసుపత్రిలో చేరాడు అతనికి కూడా కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రిలో మన ఆర్థో వైద్య నిపుణులు ఆపరేషన్ నిర్వహించి వెన్నెముక నుండి దూరం జరిగిన వెన్నెపూసలను తిరిగి యథాస్థానానికి తెచ్చి అమర్చడం చేశారు. దీనితో అతను ఇప్పుడు హాయిగా నడవగలగడమే కాదు, నడుమును సాధారణంగానే వంచగలుగుతున్నాడు. కంపెనీ డాక్టర్లు చేసిన ఆపరేషన్ వలన తాను హాయిగా నడవగలుగుతున్నానని లక్ష్మణ్ తన సంతోషం ప్రకటించారు. పై ఆపరేషన్లు సాధారణంగా హైద్రాబాద్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నిర్వహిస్తుంటారు. వాటికి లక్షలాది రూపాయల వ్యయం అవుతుంది. మన కంపెనీ ఆసుపత్రల్లో ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించడంపై కార్మికుల్లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది.

## వందనాలమ్మా... మా సింగరేణి

సింగరేణి..... ఓ సింగరేణి.....
అమ్మనీకు వందనాలమ్మా..... మా సింగరేణి
పరిపరి దండాలోయమ్మా.....2
॥సింగరేణి॥

ఓ....నీ విసరే చల్లనిచూపూ - మా కెంతో ధైర్యాన్నిచ్చి
స్వప్నాలనే పండించేతల్లి - ఎట్ల మరువగలనమ్మా నిన్ను
దక్షిణాది రాష్ట్రాలకే - రారాణివి నీవేనమ్మా
నల్లనీ రూపం ఐనా..... వెలుగులే విరజిమ్మకపోదూ
॥సింగరేణి॥

ఓ....అక్షరాస్య యువతే ఐనా- నిరక్షరాస్య జనమే ఐనా
విసిగిన ప్రాణాలు ఐనా - చెదిరిన గుండెలు ఐనా
ఆడమగ భేదంలేకా - అందరిని ఒకటిగా చేసి
ఆదరించి అక్కునచేర్చి - ఆనందాన్నే పంచకపోదూ
నల్లగా ఉన్నావని మబ్బుల్లో జాబిల్లి దాగుండకపోదూ
॥సింగరేణి॥

ఓ.....తెలంగాణ జిల్లాలోనా - సింగరేణీయుల గుండెల్లోనా
పదిలంగా పాగావేసి - ప్రేమానురాగాలను చూపి
నల్లబంగారు సిరులే పండించి - బ్రతుకుపై భరోసాపెంచి
చేరదీసి లాలించే తల్లీ - మమ్ము ఇలా ప్రేమించేతల్లి
ఎవ్వరేమన్నా సరే - మా చెయ్యి నిన్నింక వదిలేదిలేదూ
॥సింగరేణి॥

**- సి.హెచ్.సాంబశివరెడ్డి,**
అసిస్టెంట్ సూపరింటెండెంట్ 'ఏ' గ్రేడు
జి.యం. కార్యాలయము, మందమర్రి

## వందనం అభివందనం

వందనం అభివందనం
అతిథులందరికి వందనం
ఈ ప్రతిమల నెలవు స్వాగతం... ॥వంద॥

సేవా భావన వెల్లి విరియగ
జీవన మధురిమలందజేయుచు
వరముల విరులను కానుకనొసగే
సిరుల తల్లి మన సింగరేణికి ॥వంద॥

వేడుకతో కనువిందు చేసెదు
చూడచక్కని బొమ్మల కొలువుకు
దివినే వదలి భువికేతెంచిన
శ్రీవాణి గిరిజ మూర్తులకు ॥వంద॥

పచ్చదనంతో కళకళలాడుచు
ముచ్చటగొలిపే పరిసరాలలో
ఆటలాడుతూ పాటలుపాడే
తేట తెలుగుల ముద్దుగుమ్మలకు ॥వంద॥

సంప్రదాయ సంస్కృతి విలువల
సంబరాలను విరివిగ పంచే
రకరకాల రంగు రంగుల
రమణీయంబగు బొమ్మల కొలువుకు ॥వంద॥

**- రాకుమార,** టీచర్
సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్-3, గోదావరిఖని

## వెలుగుల నిప్పు

నింగి నిండా జెండా
మువ్వన్నెలు ప్రతి యెదనిండా
వెన్నెలమ్మ తోట
జాబిలమ్మ ఆట
ప్రగతి వెలుగు బాట
అభివృద్ధి జన పాట
సింగరేణి థర్మల్
జాతి వెలుగు కాంతుల్

బంధువు బంధువు
శ్వేదం కారగ
ఎంతో మేథో
మథనం జరగగ
కారు మబ్బులు
తొలగి పోవగా
చిమ్మ చీకట్లు
చిట్లి చెదరగా
నల్లని నేలన
పొడచిన భానుడు
రేయిని పగలుగా
చేయగ వచ్చెను
సింగరేణి థర్మల్
పల్లె వెలుగు కాంతుల్

కాంతి రేఖలు
శాంతి గీతము
పారిన కరెంటు
పసిడి పంటలు
కర్షక నవ్వులు
వెండి వెలుగులు
వెన్నెల పవ్వులు
వెలుగు రవ్వల
దివ్వెల వరుస దీపావళి
మన సింగరేణి థర్మల్
జాతి జనుల వెలుగుల్

ప్రగతి బాటలో
చక్రం తిప్పు
శక్తిని ఇచ్చే
నల్లని బొగ్గు
వెలుగుల నిప్పు
పల్లె వెలుగుల
చల్లని తల్లి
సింగరేణి థర్మల్
జాతి వెలుగు కాంతుల్

**- చుక్కల శ్రీనివాస్,**
అసిస్టెంట్ సూపరింటెండెంట్,
ఎస్.టి.పి.పి., జైపూర్

టి న్యూస్‌లో వస్తున్న మన సింగరేణి స్రవంతి ఎంతో బాగుంటుంది. వారంలో సింగరేణిలో జరిగిన విషయాలన్ని అరగంట వార్తలుగా ఇవ్వడం చాలా నచ్చింది. సింగరేణిలో ఎక్కడ ఏమి జరుగుతుందో ఆదివారం నాడు తెల్సిపోతుంది. సింగరేణీయుల సమాచారం పత్రిక ఎంతో బాగుంటుంది. కలర్ పేజీలతో పాటుగా మంచి సమాచారం ఇస్తున్నారు. ఇది చాలా బాగా నచ్చింది. శ్రీ ఎన్.శ్రీధర్ గారు మన సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎం.డి.గా రావడం మా యొక్క సింగరేణి కార్మిక కుటుంబాలకు, మరియు వ్యక్తిగతముగా నాకు ఎంతో ఆనందంగా, అదృష్టముగా భావిస్తున్నాను. ఆయన మన సంస్థకు వచ్చిన తర్వాత అతడు తన కుటుంబ బాధ్యతలు కన్నా సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులే తమ కుటుంబముగా భావించి , ఆహర్నిషలు పట్టుదలతో కృషి చేస్తూ, సింగరేణి సంస్థను బంగారు సంస్థగా తయారుచేశారు. మా యొక్క సింగరేణీయుల క్షేమం కోరి సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరాన్ని ప్రతి ఏరియాలో గల ఏరియా ఆసుపత్రిలో నిర్వహించడం ద్వారా, మేము హైద్రాబాద్ వెళ్లకుండా ఇక్కడనే వైద్యం పొందుతున్నారు. ఈ విషయం నాకు చాలా సంతోషంగా ఉంది. కార్మికుల కుటుంబంలో ఉన్న అందరు ఈ విషయంలో చాలా సంతోషిస్తున్నారు. ఇప్పటి వరకు ఏ చైర్మన్ అండ్ ఎం.డి. ఐన ఇంతటి చక్కని కార్యక్రమాలు చేపట్టరా? కార్మికుల శ్రేయస్సు ఇంతగా పట్టించుకొన్నారా? ప్రతి కార్మికుడు ఆయన గురించి గురించి చెప్పుకొనుచున్నారు. నిజముగా కార్మికుల హృదయాలలో స్థానం సంపాదించుకున్న ఛైర్మన్ అండ్ ఎం.డి.గా శ్రీ ఎన్.శ్రీధర్ గారు నిలిచిపోతారు.

**- తుంగపిండి రాజమల్లు, జనరల్ మజ్దూర్, క్వాలిటీ కంట్రోల్, ఎస్.టి.పి.పి., జైపూర్**

T NEWS
మీరు చూస్తున్నారా ?
సింగరేణి స్రవంతి
టి - న్యూస్ ఛానెల్ లో
**ప్రతీ ఆదివారం మధ్యాహ్నం 1.30 గం॥లకు**
సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో జరిగే వార్తలు,
ఇంటర్వ్యూలు, సాంస్కృతిక కార్యక్రమాలు,
మొదలైన విశేషాలు - **తప్పక చూడండి**

# సింగరేణి వ్యాప్తంగా ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మార్చి8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సింగరేణి వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. సింగరేణి ఎంప్లాయిస్ వైవ్స్ అసోసియేషన్ (సేవా) ఆధ్వర్యంలో అన్ని ఏరియాల సేవా అధ్యక్షుల సారథ్యంలో ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించిన ఈ వేడుకలలో మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్పోరేట్, కొత్తగూడెం, మణుగూరు తదితర ఏరియాల్లో జరిగిన ఉత్సవాల్లో డైరెక్టర్ల సతీమణులు శ్రీమతి విజయలక్ష్మి రమేష్ కుమార్, శ్రీమతి మంజులా పవిత్రన్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మహిళలు స్వయం శక్తితో స్వావలంబన దిశగా అడుగులు వేయాలనీ, ఇందుకు కంపెనీ అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. మహిళలకు ఈ సందర్భంగా పలురకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మహిళలు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




కార్పోరేట్‌లో మహిళా దినోత్సవ సందేశమిస్తున్న శ్రీమతి మంజుల పవిత్రన్‌కుమార్



మణుగూరులో ప్రారంభోపన్యాసం చేస్తున్న శ్రీమతి విజయలక్ష్మి రమేష్‌కుమార్



కొత్తగూడెంలో



రామగుండం-1 లో



ఇల్లందులో



ఆడ్రియాల & రామగుండం-3 లో



బెల్లంపల్లిలో



శ్రీరాంపూర్‌లో



భూపాలపల్లిలో



రామగుండం-2లో



మందమర్రిలో

# ప్రగతి పథంలో సింగరేణి



భూపాలపల్లిలో ఫిబ్రవరి 25,26వ తేదీలలో జరిగిన కోలిండియా ఇంటర్‌కంపెనీ అథ్లెటిక్‌మీట్‌లో బహుమతులు అందజేస్తున్న ముఖ్య అతిథి గౌ॥ శ్రీ యస్.మధుసూధనాచారి (రాష్ట్ర శాసనసభ స్పీకర్), సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్, ఐ.ఎ.ఎస్.




భూపాలపల్లి కోలిండియా స్థాయి ఇంటర్‌కంపెనీ అథ్లెటిక్‌మీట్ బహుమతి ప్రధానోత్సవంలో ప్రత్యేక అతిథిగా పాల్గొని సందేశమిస్తున్న సంస్థ ఛైర్మన్ & ఎం.డి. శ్రీ ఎన్.శ్రీధర్, ఐ.ఎ.ఎస్.




హైద్రాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన డా॥బి.ఆర్ అంబేద్కర్ 127వ జయంతి ఉత్సవాలలో సందేశమిస్తున్న శ్రీ ఎన్.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్).



అడ్రియాల లాంగ్‌వాల్‌కు సంబంధించి బోల్డర్ మైనర్ యంత్రాన్ని ఏప్రిల్ 7వ తేదీన ప్రారంభిస్తున్న డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీ బి.రమేష్‌కుమార్.



భూపాలపల్లి ఏరియాలో కె.టి.కె.5 గనిలో మ్యాన్ రైడింగ్ సిస్టంను మార్చి 23వ తేదీన ప్రారంభిస్తున్న డైరెక్టర్ (పి&పి) శ్రీ ఎ.మనోహర్‌రావు.




భూపాలపల్లిలో ఏప్రియల్ 22న జరిగిన సి.యం.పి.ఎఫ్. - ఆధార్ అనుసంధాన అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న డైరెక్టర్ (ఫైనాన్స్ & పా) శ్రీ జె.పవిత్రన్ కుమార్ ఐ.ఆర్.ఎస్.




మందమర్రి ఏరియాలోని శాంతిఖని మ్యాన్‌వైండింగ్ సిస్టంకు మార్చి 9వ తేదీన శంకుస్థాపన చేస్తున్న డైరెక్టర్ (ఇ & యం) శ్రీ ఎస్.శంకర్




సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టులో 46వ జాతీయ రక్షణ వారోత్సవాలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ సి.హెచ్.కిషన్

Printed & Published by : J. NAGAIAH, CPRO, GM (Co-ordination) on behalf of
The Singareni Collieries Company Ltd., Singareni Bhavan, PB No. 18, Red Hills, Hyderabad - 500 004. Telangana State
040–23142151